రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు జీనియస్ విద్యార్థుల ఎంపిక

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు ఆర్. అభిజ్ఞాన, వెంకట్‌లు ఎంపిక కావటంతో వారిని ఆ స్కూల్ కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి, జె.కల్పనారెడ్డిలు అభినందించారు. బుధవారం మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్‌లో క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు ఆర్.అభిజ్ఞానను, వెంకట్‌ను వారు అభినందించారు. అయితే ఈ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఆర్.అభిజ్ఞాన వికారాబాద్ జిల్లాలో జరిగిన ఎస్‌జిఎఫ్ ఖోఖో-14 బాలికల జట్టు విభాగంలో పాల్గొని మేడ్చల్ జిల్లాకు రెండవ స్థానంలో రాణించినట్లు తెలిపారు. దీనిలో భాగంగ వికారాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన విద్యార్థులు ఈ జట్టులో పాల్గొన్నారు. జీనియస్ స్కూల్ విద్యార్థిని ఆర్.అభిజ్ఞాన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనటానికి ఎంపికైనట్లు శామీర్‌పేట జోనల్ ఎస్‌జిఎఫ్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. విద్యా ర్థిని ఆర్.అభిజ్ఞాన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనటానికి ఎంపికైనందుకు ఆయన అభినందించారు. అదే విధంగా జీనియస్ గ్రామర్ హైస్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి వెంకట్ వాలీబాల్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనటానికి ఎంపిక అయినట్లు కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 22వ తేదీన జార్ఖండ్‌లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనటానికి విద్యార్థి వెంకట్ వెళుతున్నందుకు ఆ విద్యార్థిని అభినందించారు. జీనియస్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు ఆర్.అభిజ్ఞాన, వెంకట్‌లు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనటానికి ఈ స్కూల్ నుంచి వెళుతుండటం అభినందనీయమని కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనారెడ్డిలు పేర్కొన్నారు.



అభినందిస్తున్న కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ కల్పనారెడ్డి

# పోలింగ్‌కు పోదాం చలో చలో

**మరి కొన్ని గంటల్లో తొలి విడత పంచాయతీ ఎన్నిక**
**పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లూ పూర్తి**
**పల్లెలకు తరలిన సిబ్బంది**
**పట్టణాల నుంచి చేరుకున్న వలస ఓటర్లు**



ఎన్నికల విధులకు సిద్ధమవుతున్న సిబ్బంది



బ్యాలెట్ బాక్స్‌లను పోలింగ్ కేద్రాలకు తరలిస్తున్న దృశ్యం



శంషాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** షాద్‌నగర్ నియోజకవర్గంలో 146 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఆరు గ్రామాల్లో ఏకగ్రీవం తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో షాద్ నగర్ నియోజకవర్గంలో 153 గ్రామ పంచాయతీలకు గాను ఆరు గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవులు ఆరు ఏకగ్రీవం కాగా మిగిలిన 1,047 గ్రామ పంచాయతీలకు నియోజకవర్గంలో ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. అదేవిధంగా 1072 వార్డులగాను 190 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ప్రస్తుతం 882 వార్డులకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ సందర్భంగా షాద్ నగర్ ఫరూక్ నగర్ మండలంలో 405 పోలింగ్ స్టేషన్లలో ఓట్లు వేసేందుకు ఏర్పాటు చేశారు. 12 రూట్లు ఉండగా నాలుగు జోన్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో గ్రామ పంచాయతీ ఎన్నిక కోసం ఒక ఆర్వోను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 12 రూట్లలో 35 బస్సులను ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు జరగనుండగా రెండు గంటలకు అదే రోజు కౌంటింగ్ ప్రారంభమవుతుంది. అదేరోజు ఫలితాలను ప్రకటిస్తారు. సుమారు 500 మందితో మండలంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరు ఎసిపిలు పదిమంది సిఐలు 30 మంది ఎస్ఐలు మిగతా సిబ్బంది వందల సంఖ్యలో మండలాన్ని మొహరించారు.

## ప్రెసిడెంట్ గారెవరో..

- పల్లెల్లో క్షణం క్షణం ఉత్కంఠ - ఒంటి గంట వరకే పోలింగ్ - బ్యాలెట్ పద్ధతిలోనే ఓటింగ్
- ఓటర్లకు గుర్తింపు కార్డులు తప్పనిసరి - సర్పంచ్ అభ్యర్థికి గులాబి రంగు
- వార్డు అభ్యర్థికి తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు - బ్యాలెట్ పత్రం చివరలో నోటా గుర్తు
- మధ్యాహ్నం 2 నుంచి కౌంటింగ్



**నందిగామ, డిసెంబరు 10 (ప్రభాతవార్త) :** హోరాహోరీగా తలబడిన అభ్యర్థుల రాజకీయ భవితవ్యం మరి కొన్ని గంటల్లో తేలనుంది. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తొలి విడత ఎలక్షన్లకు రంగం సిద్ధమైంది. ఈ నెల 11న జరిగే ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈసారి పంచాయతీ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి మధ్యా హ్నం ఒంటి గంట వరకే పోలింగ్ జరగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలై సాయంత్రానికి ఫలితాలు వెల్లడిస్తారు. ఆ తర్వాత ఎన్నికైన వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌లను ఎన్నుకుంటారు.

ఓటరు గుర్తింపు కార్డు పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలి. లేని పక్షంలో ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, రేషన్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫొటో ఉన్న బ్యాంక్ లేదా పోస్టాఫీసు ఖాతాపాస్ బుక్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల గుర్తింపు కార్డు, పెన్షన్ పొందే గుర్తింపు కార్డు ఆర్జీఐ (రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా) జారీ చేసిన స్మార్ట్ కార్డులను మాత్రమే పరిగణన లోకి తీసుకుంటారు.

ఒక్కో వార్డుకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తుండగా సర్పంచ్ అభ్యర్థి, వార్డు అభ్యర్థిగా ఒకేసారి ఓటువేసే అవకాశం కల్పిస్తారు. సర్పంచ్ అభ్యర్థికి గులాబి రంగు, వార్డు అభ్యర్థికి తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు అందజేస్తారు. నచ్చిన అభ్యర్థి గుర్తుపై స్వస్తిక్ ముద్రవేసి ఒకే బ్యాలెట్ డబ్బాలో వేయాల్సి ఉంటుంది. గ్రామపంచాయతీ ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలోనే నిర్వహించన్నారు. ఒక్కో పంచాయతీలో ఒక ఓటు సర్పంచ్‌కు, మరో ఓటు వార్డు సభ్యుడికి.. ఇలా రెండు ఓట్లు వేయాల్సి ఉంటుంది. ఓటర్లకు అందజేసే బ్యాలెట్ పత్రాలు రెండు రంగుల్లో ఉంటాయి. సర్పంచ్ అభ్యర్థులకు గులాబీ, వార్డు సభ్యులకు తెలుపు రంగులో బ్యాలెట్ పేపర్లు ఉంటాయి. బ్యాలెట్ పత్రాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఉండవు. కేవలం వారికి కేటాయించిన గుర్తులు మాత్రమే కనిపిస్తాయి. సర్పంచ్ అభ్యర్థులకు 30, వార్డు సభ్యులకు 20 గుర్తులు కేటాయించారు.

బ్యాలెట్ పత్రం చివరలో నోటా గుర్తు ఉంటుంది. పంచాయతీ ఎన్నికల్లో కూడా బ్యాలెట్ చివరిలో నోటాను వినియోగిస్తున్నారు. పై అభ్యర్థులు నచ్చకపోతే ఓటరు నోటాకు ఓటు వేయొచ్చు. ఒక్క బ్యాలెట్ పేపర్లో ఎనిమిది గుర్తులతో పాటు చివరలో నోటా గుర్తుకు స్థానం ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ సంఖ్య దాటితే మరో బ్యాలెట్ పేపర్ జతచేస్తారు. అంటే ఎక్కడైనా ఎనిమిది మందికి మించి బరిలో ఉంటే అదనపు బ్యాలెట్ వినియోగిస్తారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ఊపందుకుంటున్నాయి. బ్యాలెట్ బాక్సులు, మిగతా 4లో

## ఏమాత్రం నిర్లక్ష్యం వద్దు

### కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశం

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు10, ప్రభాతవార్త:** జిల్లాలోని గ్రామ పంచాయతీలలోజరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శంషాబాద్ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మైక్రో అబ్జర్వర్లతో మాట్లాడి పలు సూచనలు చేసారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణ్ణంగా వివరించారు.

## పోలింగ్ మెటీరియల్ తనిఖీ



ఏర్పాట్లపై పోలింగ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం మొదటి విడుత ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటిరియల్ పంపిణీని పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డి స్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటిరియల్‌ని చెక్ చేశారు. లాగే పోలింగ్ మెటిరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే బొంరాస్‌పేట్ ఎంపీడీఓ కార్యాలయంలో స్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్ళి ఎన్నికల సామాగ్రిని బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్స్‌లను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్దంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు, బాక్స్‌లు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## నగదు పంపిణీ అడ్డుకున్నందుకు దాడి

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్ కారు ధ్వంసం**

**ఎక్లాస్ ఖాన్ పేట 1వ వార్డు సభ్యుడు జింకల యాదయ్య ఫిర్యాదు**



**కేశంపేట డిసెంబర్ 10 ప్రభాత వార్త..** కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో బుధవారం కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది. గ్రామానికి చెందిన ఒకటో వార్డు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి జింకల యాదయ్యపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు దాడి చేసినట్లు కేశం పేట పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనకు సం బంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎక్లాస్ ఖాన్ పేట గ్రామా నికి చెందిన ఒకటో వార్డు అభ్యర్థి జింకల యాదయ్య బుధవారం ఒకటో వార్డులో కొందరు ప్రజలకు డబ్బులు పంపిణీ చేస్తున్నారన్న విశ్వాస లియా సమాచారంతో అక్కడికి వెళ్లి చూడగా అక్కడ డబ్బులు పంపిణీ జరుగుతుందని ఈ డబ్బు పంపిణీ చేయొద్దని తాను అడ్డుకోగా అదే గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చిన్న కుమారుడు ఎల్లనమోని మురళి, ఎల్లనమోని హరిశేఖర్, ఎల్లనమోని శ్రీహరి, మిగతా 4లో

## 14 మంది అధికారులపై వేటు

**ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం ఫలితం**
**కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఉత్తర్వులు జారీ**

**వికారాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన 14 మంది ప్రిసైడింగ్ అధికారుల ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం దౌల్తాబాద్ మండలానికి చెందిన గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులుగా నియమించారు. వీరు బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున కలెక్టర్ విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన వారిలో వంగరి అఖిల్, తన్వీర్ ఫాతిమా, రాజ శేఖర్, నాటికరూ నీలప్ప, తలారి పద్మమ్మ, కే.మౌనిక, విజయలక్ష్మి, కాల్ కొండి గోపి సాయి, పా నుగంటి శారద, ఎండి ఆయుబ్ పాష, సిందే శ్రీనివాస రమేష్, ఎక్కేల్లి భీమయ్య, సబీహ సుల్తానా, ఇస్రా జాబిన్ లు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

### ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే ఖబడ్దార్ : ఎస్పి స్నేహమెహ్రా

**వికారాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** జిల్లాలో జరుగబోయే మొదటి దశ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల ు పర్యవేక్షించడానికి, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా తెలిపారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్ల ు సమీక్షించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పౌరులందరూ ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లు, ట్రబుల్ మంగర్‌లందరినీ ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, లైసెన్స్ పొందిన తుపాకులు, ఇతర ఆయుధాల ు పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేసుకునే ప్రక్రియ ు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు, ప్రభుత్వ ఆస్తులకు, లేదా సాధారణ ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగించినా, భయభ్రాంతులకు గురిచేసినా, చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.



సత్యసాయి రథయాత్రలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## నేనూ సత్యసాయి భక్తుడినే..

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** తాను కూడా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా భక్తుడినే అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. పుట్టపర్తి ప్రేమ ప్రవాహిని రథము పుట్టపర్తి నుండి వికారాబాద్ పట్టణంలోని స్థానిక భగవాన్ శ్రీ సత్యసాయి జ్ఞాన కేంద్రానికి బుధవారం చేరుకుంది. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ శ్రీ సత్య సాయి బాబాకు హారతి ఇచ్చి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యము ధర్మము శాంతి ప్రేమ అహింస ఐక్యత బాబా తెలిపిన సందేశాల ు వ్యాప్తి చేయడమే ఈ రథయాత్ర యొక్క ఉద్దేశమని అన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలలో ప్రేమ శాంతి సమైక్యత పెంపొందించడంలో, సత్య సాయి బాబా కృషి చేశారని తెలిపారు. దేశంలో అనేక గ్రామాలు పట్టణాలలో సత్య సాయి కేంద్రాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎల్లప్పుడూ జరుగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. మిగతా 4లో



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## హైవే పనులు వేగవంతం

### అధికారులకు కలెక్టర్ ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 10, ప్రభాతవార్త :** జిల్లాలో జరుగుతున్న జాతీయ రోడ్డు నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని, సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జాతీయ రహదారుల నిర్మాణంపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. దీనిలో ఎన్‌హెచ్ఏఐ పిడి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని జాతీయ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంకు సంబంధించి రోడ్డు విస్తరణపై ఉన్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి కోర్టు కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వ పరాలు తెలుసుకుని, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ పిడి కీర్తిభరద్వాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలింది రెండే



**మహానగరంలో విలీనంతో కనుమరుగైన మేడ్చల్ రూపురేఖలు**

**23 వార్డులకు మిగిలింది కేవలం రెండు డివిజన్లే**

**వేలాది మందికి ఇద్దరే ప్రాతినిధ్యం**

**మున్సిపాలిటీ నుంచి మెట్రోపాలనకి మారిన మేడ్చల్**

**డివిజన్ హద్దుల ప్రకటనతో ఆశావహుల్లో నిరాశ**

**గణనీయంగా తగ్గనున్న రాజకీయ ప్రాధాన్యం**

**స్థానిక నాయకత్వం బలహీనపడే ప్రమాదముందని పార్టీల శ్రేణుల ఆందోళన**

**మేడ్చల్, డిసెంబరు 10 (ప్రభాతవార్త) :** హైదరాబాద్ మహానగరం విస్తీర్ణంలో భాగంగా మేడ్చల్ జిల్లాలోని స్థానిక సంస్థలు కనుమరుగయ్యాయి. మేడ్చల్ జిల్లా దేశంలోనే విభిన్న జిల్లాగా ఉండేది. ప్రస్తుతం మారిన సమీకరణాలతో జిల్లా రూపురేఖలు మారిపోయాయి. మేడ్చల్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో అధికారికంగా విలీనమైన నేపథ్యంలో ఈ ప్రాంత రాజకీయ చిత్రం పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు 23 వార్డులతో ప్రాధాన్యం కలిగిన మున్సిపాలిటీ, తాజాగా ప్రభుత్వం జారీ చేసిన జీఓతో కేవలం రెండు కార్పొరేటర్ డివిజన్లకే పరిమితమైంది. మేడ్చల్‌తో పాటు గుండ్లపోచంపల్లి పరిధిని కూడా పరిగణనలోకి తీసుకొని మేడ్చల్ డివిజన్, కిష్టాపూర్ డివిజన్‌గా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

బలమైన స్థానిక నాయకత్వం ఉన్న మేడ్చల్ జిహెచ్ఎంసిలో విలీనం కాకముందు మేడ్చల్ ప్రాంతంలో రాజకీయంగా ప్రజాప్రతినిధుల వ్యవస్థ చాలా విస్తృతంగా ఉండేది. మున్సిపాలిటీలో 23 వార్డులు ఉండేవి. మేడ్చల్, అత్వెల్లి గ్రామపంచాయతీలుగా ఉండేవి. మేడ్చల్ కుకిష్టాపూర్ అనుబంధ గ్రామంగా ఉండేది. గిర్మాపూర్, రాయిలాపూర్ వేర్వేరు గ్రామ పంచాయతీలుగా ఉండేవి. ఇందులో ప్రతి గ్రామానికి సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు ఉండేవారు. మేడ్చల్ పరిధిలో మాత్రమే ఏడు ఎంపీటీసీలు ఉండగా, గిర్మాపూర్, రాయిలాపూర్‌కు కూడా తమతమ ఎంపీటీసీలు ఉండేవారు.

చిన్న చిన్న స్థాయిలో నాయకత్వం విస్తరించి ఉండడం వల్ల ప్రతి గ్రామ సమస్య గ్రామంలోనే పరిష్కారమయ్యేది. అభివృద్ధి ప్రాజెక్టులు కూడా గ్రామ స్థాయిలోనే నిర్ణయించబడేవి. గత మున్సిపల్ పాలకవర్గం ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాయిలాపూర్, పూడూరు వంటి పెద్ద గ్రామ పంచాయతీలను కూడా మేడ్చల్ మున్సిపాలిటీలో విలీనం చేసింది. దీంతో మున్సిపాలిటీ పరిధి మరింత పెద్దది అయ్యింది. ఇప్పటికే మేడ్చల్, కిష్టాపూర్, అత్వెల్లి, గిర్మాపూర్ ఉన్న సందర్భంలో రాయిలాపూర్, పూడూరు చేరడంతో ఈ మొత్తం పరిధి ఒక పెద్ద పట్టణ మిగతా 4లో

## అభ్యంతరాలు ఉంటే 17 లోగా చెప్పండి

### మున్సిపల్ కమిషనర్



బైక్‌పై ప్రయాణం చేసేవారికి ఉచితంగా హెల్మెంట్‌లు అందిస్తున్న సిఐ ఆంజనేయులు

## బైక్ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించాలి

**కీసర, డిసెంబరు10, ప్రభాతవార్త:** బైక్‌పై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి వాహనాలను నడపాలని కీసర సిఐ ఆంజనేయులు అన్నారు. యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జియాపల్లి గ్రామానికి చెందిన బానోత్ కళ్యాణ్ నాయక్ (18) జూన్ 2025లో ఈసిఐఎల్ నుండి జియాపల్లి గ్రామానికి బైక్‌పై వస్తుండగా హెల్మెంట్ లేకుండా ప్రయాణించడం వలన కీసర గ్రామంలో ఆర్‌టిసి బస్సుతో జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. తమ స్నేహితుడికి జరిగిన సంఘటన మరొకరికి జరగకూడదని భావించిన కళ్యాణ్ స్నేహితులు ప్రవీణ్ నాయక్, దుర్గా ప్రసాద్, దినేష్, కిరణ్, నితిన్, మధు, సాయిలు బుదవారంకళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం చేపట్టి సిఐ ఆంజనేయులు ఆద్వర్యంలో 10 మంది బైక్ నడుపుతున్న ప్రయాణికులకు ఉచితంగా హెల్మెంట్‌లు అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు హెల్మెంట్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి సంవత్సరం హెల్మెంట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాల్లో వందలాది యువకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. హెల్మెంట్ వాడకం వల్ల ప్రమాదాల్లో తల గాయాలు ఎదురయ్యే శాతం గణనీయంగా తగ్గుతుందన్నారు. చట్టపరమైన కర్తవ్యం మాత్రమే కాదు కుటుంబం కోసం మన జీవితం కోసం హెల్మెంట్ తప్పనిసరి అన్నారు. ప్రతి రైడర్‌తో పాటె పిలియన్ రైడర్ కూడా హెల్మంట్ ధరించాలన్నారు. సమాజంలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. యువత హెల్మెంట్‌ను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో, పట్టుదలతో ముందుకు సాగాలి

..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా
..జిల్లాలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు10, ప్రభాతవార్త:** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో, పట్టుదలతో ఉంటూ ముందుకు సాగాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్



మేడ్చల్ జిల్లా తిమ్మాయిపల్లిలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, పాల్గొన్న అధికారులు, దివ్యాంగుల దృశ్యం

రాధికగుప్తా సూచించారు. దివ్యాంగులు అనుకుంటే ఏదైనా సాధించవచ్చని, ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని ఆమె అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామ పరిధిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా మహిళా, శిశు వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పాల్గొని ఇటీవల దివ్యాంగులకు నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించటానికి, అదే విధంగా దివ్యాంగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని అధికారులు


జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాను సన్మానిస్తున్న మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి

అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అజయ్‌లక్ష్మి, జిల్లాలోని సిడిపిఓలు, జిల్లా దివ్యాంగుల అసోసిషియేషన్ ముఖ్య అధ్యక్షులు, జిల్లా ఎన్‌జిఓల అధ్యక్షులు, సభ్యులు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌ని సన్మానించిన కమిషనర్

**కీసర, డిసెంబరు10, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ జిహెచ్‌ఎంసిలో విలీనం కావడంతో ఇప్పటి వరకు ప్రత్యేక అధికారిగా సేవలందించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాను బుధవారం మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి శాలువాతో సన్మా నించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా నియమించినప్పటి నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకత్వం వహించడంతో పాటు ప్రజా సేవలో కీలక పాత్ర పోషించారన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిపరంగా తీసుకున్న నిర్ణయాలు, అమలుచేసే విధానం ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం రాధికా గుప్తాకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

..9 రూట్‌లు..155 వార్డులు..పోలింగ్ కేంద్రాలకు తరలిన సామాగ్రి
..పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు

**కొడంగల్, డిసెంబరు10, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగే మొదటి విడుత ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ ద్వారా పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. కొడంగల్ మండలంలో 24 గ్రామపంచాయతీలకు గాను 30,732 మంది ఓటర్లు ఉన్నారు. ఇందుకుగాను మండలంలో 212 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎన్నికల విధుల్లో పీఓ=212, ఏపీఓ=260 మంది అధికారులు పాల్గొననున్నారు. మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా అందులో టేకుల్‌కోడ్ ఏకగ్రీవమైంది. మిగితా 24 గ్రామపంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు 69 మంది పోటీ చేస్తుండగా పాటు 155 వార్డులకు 348 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా వాటికి పోలింగ్ జరుగనుంది. కొడంగల్ మండలాన్ని అధికారులు 9 రూట్లుగా విభజించి మెటిరియల్ తరలించేందుకు పోలింగ్ సిబ్బందికి 19 బస్సులను ఏర్పాటు చేశారు. కాగా గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగనుంది. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఫలితాలు సాయంత్రానికి వెలువడే అవకాశం ఉంది.

### కొడంగల్ మండలంలో డిఎస్పి అధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడుతలో కొడంగల్ మండలంలో జరిగే పోలింగ్‌కు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రం దగ్గర సవిల్ పోలీసులతో పాటు ఏఆర్ పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరుగకుండా ప్రత్యేక టీంలతో గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు. పోలింగ్ ఏర్పాట్లుకు గాను డీఎస్పీ అద్వర్యంలో 13 మంది సీఐలు, 11 మంది ఎస్సైలు, 10 మంది ఏఎస్సైలతో పోలింగ్ కేంద్రాల దగ్గర ఏలాంటి అలజడులకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 101మంది సివిల్ పోలీసులు, 20 మంది హెచ్‌సీలు, 59 మంది పీసీలు, 20 మంది ఏఆర్ పోలీసులతో పాటు 24 మంది టీజీఎస్పీ ప్రత్యేక పోలీసు అధికారులు ఉండగా అందులో ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెచ్‌సీలు, 20 మంది పీసీలతో పాటు అటవీశాఖ పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్



పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు


పోలింగ్ సిబ్బంది తరలివెళ్ళేందుకు సిద్దంగా ఉన్న బస్సులు




## పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

మండల ప్రత్యేక అధికారి రమాదేవి

**కేశంపేట, డిసెంబరు10, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలకు గాను దేవుని గుడి తండా గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మిగతా 28 గ్రామపంచాయతీలలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల ప్రత్యేక అధికారి రమాదేవి తెలిపారు. కేశం పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధించిన సామాగ్రిని ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన అధికారులకు బుధవారం సామాగ్రిని అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీఓ కిష్టయ్య లతోపాటు ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తూంకుంటలో రెండు కిలోల గంజాయి పట్టివేత

..నిందితుడు అరెస్ట్, రిమాండ్
..పోలీసుల తనిఖీతో పట్టుబడిన వైనం

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తూంకుంటలో రెండు కిలోల గంజాయిని పట్టుకుని ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. బుధవారం శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం తూంకుంట స్పోర్ట్స్ స్కూల్ సమీపంలో గల శిల్పిదాబా దగ్గరలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేయగా, పోలీసులను చూసి పారిపోవటానికి ప్రయత్నించిన వ్యక్తి శుభోమ్‌జెనా (23) అతని వద్ద 1.980కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వాడని, ప్రస్తుతం తూంకుంట బ్యాంకు కాలనీలో నివసిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. అయితే ఒడిస్సాలోని సిద్దాంత్ చౌదరి అలియాస్ బబ్లూ వద్ద నుంచి 2కెజీల గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్మాలని ప్రయత్నించినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఆ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట ఎస్ఐ సోమిరెడ్డి, సిబ్బంది తనిఖీలు చేసి పట్టుకున్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



తూంకుంట సమీపంలో గంజాయిని తీవెళ్తున్న వ్యక్తిని పట్టుకున్న శామీర్‌పేట పోలీసుల దృశ్యం

# జిహెచ్‌ఎంసి వార్డుల విభజనపై అభ్యంతరాల స్వీకరణ

.. ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
.. ఏడు రోజుల పాటు స్వీకరణలు
..డిప్యూటీ కమిషనర్

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో ఇటీవల విలీనమైన శివారు మున్సిపాల్టీలను కలుపుతూ మొత్తం వార్డులు 300లుగా విభజించి వార్డుల విభజించినందున విడుదల అయిన ముసాయిదాపై అభ్యంతరాలు, అభిప్రాయాలు తెలియజేయటానికి తూంకుంట సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతి తెలిపారు. దీనికి శామీర్‌పేట మండలం జిహెచ్‌ఎంసి తూంకుంట (మున్సిపల్) సర్కిల్ కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్‌ను ఆమె ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయటం జరిగిందని అన్నారు. వార్డుల సరిహద్దులు, పూర్తి వివరాలతో ముసాయిదా వెలువడినందున ప్రజలు తమ అభ్యంతరాలను, అభిప్రాయాలను ప్రత్యేక కౌంటర్‌లో ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటలకు వరకు ఏడు రోజుల పాటు అందుబాటులో ఉన్న పార్మాట్ రూపంలో స్వీకరించటం జరుగుతుందన్నారు. ప్రజలు నేరుగా కార్యాలయంకు వచ్చి అభ్యంతరాలు, అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జిహెచ్‌ఎంసి తూంకుంట మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద అభ్యంతరాలు, అభిప్రాయాల స్వీకరణకు కౌంటర్‌ను ఏర్పాటు చేసిన డిప్యూటీ కమిషనర్ జ్యోతి, పాల్గొన్న సిబ్బంది దృశ్యం

# లెక్చరర్ భట్టాచారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన

..వీడియోలు వైరల్‌తో విచారించి
కేసు నమోదు చేసిన పోలీసులు

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని ఇన్‌స్టూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్ (ఐపిఇ) కాలేజీలో లెక్చరర్ భట్టాచారి హిందూ దేవతల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని నిరసిస్తూ ఆ కాలేజీ వద్ద భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎన్.రవీందర్‌గౌడ్, పలువురు సభ్యులు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. శామీర్‌పేటలోని ఐపిఇ కాలేజీలో చేసిన ప్రసంగం (లెక్చర్) లో లెక్చరర్ భట్టాచారి హిందూ దేవుళ్లను, హిందీ దేవతలను, భగవద్గీతను, వేదాలపైన మంగళవారం అనుచిత వ్యాఖ్యలు చేయటం జరిగిందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయన చేసిన ప్రసంగం వీడియోలు వైరల్ కావటంతో వారు స్పందించి ఆందోళనకు దిగారు. ఇలాంటి వ్యక్తులను కాలేజీలో లెక్చరర్‌గా తీసుకున్నందుకు కాలేజీ మేనేజ్‌మెంట్‌పై, వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపైన న్యాయపరంగా చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై వారు శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే శామీర్‌పేట పోలీసులు విచారణ జరిపారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి లెక్చరర్‌పై కేసు నమోదు చేసినట్లు, ఆయన ఒక



రోజు క్లాస్ తీసుకోవటానికి కాలేజీకి వచ్చినట్లు శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ పేర్కొన్నారు. దీంతో శామీర్‌పేట ఐపిఇ కాలేజీ వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎన్. రవీందర్‌గౌడ్, పలువురు సభ్యులు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేయటంతో పోలీసులు స్పందించి విచారణ జరిపి తగు చర్యలు చేపట్టారు. శామీర్‌పేట పోలీసులు స్థానిక ఐపిఇ కాలేజీ వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.


శామీర్‌పేటలోని ఐపిఇ కాలేజీలో లెక్చరర్ భట్టాచారి హిందు దేవతల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటంపై చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేసిన భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎన్.రవీందర్‌గౌడ్, పలువురు సభ్యుల దృశ్యం

## అభ్యంతరాలు ఉంటే 17 లోగా చెప్పండి

**మేడ్చల్, డిసెంబరు 10 (ప్రభాతవార్త) :** 17వ తేదీలోపు అభ్యంతరాలు కోరుతున్న కమిషనర్‌ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీని రెండు భాగాలుగా విభజించామని, అందులో కిష్టాపూర్ మరియు మేడ్చల్ డివిజన్లు కొత్తగా ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు. తాజా డీలిమిటేషన్ ప్రకారం తయారు చేసిన ముసాయిదా గెజిట్‌ను మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంతో పాటు మండల రెవెన్యూ మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో నోటీస్‌బోర్డులో ప్రదర్శించామని, ప్రజల సూచనలు, అభ్యంతరాలకు అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు. ఈ విభజనపై ఎవరికి అయినా అభ్యంతరాలు ఉంటే, 17వ తేదీ లోగా రాతపూర్వకంగా మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలి అని కమిషనర్ స్పష్టం చేశారు. అభ్యంతరాలన్నీ పరిశీలించిన తర్వాత తుది డీలిమిటేషన్ జాబితాను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు పేర్కొన్నారు.

### పూడూరు పేరుతోనే కొత్త వార్డును ఏర్పాటు చేయాలి

**- మాజీ సర్పంచులు స్రవంతి వెంకటేష్ బాబు యాదవ్...**

**మేడ్చల్, డిసెంబరు 10 (ప్రభాతవార్త) :** మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు గ్రామాన్ని కిష్టాపూర్ 298వ వార్డు పేరుతో చూపిస్తూ విడుదల చేసిన గెజిట్ పూర్తిగా అన్యాయమని గ్రామస్తులంతా తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ మండలంలో అత్యంత పెద్ద గ్రామాల్లో ఒకటైన పూడూరుకు 3500 ఎకరాల విస్తీర్ణం, 4200 మంది ఓటర్లు, 14 గ్రామాల కేంద్రంగా సాగుతున్న రైతు సేవ సహకార సంఘం, జిల్లా పరిషత్ పాఠశాల, పల్లె దవాఖాన, వెటర్నరీ ఆసుపత్రి, పోస్ట్ ఆఫీస్ వంటి అన్ని ప్రభుత్వ సదుపాయాలు ఉన్నాయి. మున్సిపాలిటీలో రెండు మాత్రమే ఉన్న సహకార సంఘాల్లో ఒకటి కూడా పూడూరులోనే ఉంది. సెంట్రల్ అండర్గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, వార్డు కార్యాలయం, ఇంటింటికీ గ్యాస్ పైపులు వంటి అన్ని మౌలిక వసతులు ఉన్న ప్రధాన గ్రామం ఇది. ఇంత పెద్ద గ్రామాన్ని, తక్కువ జనాభా ఉన్న కిష్టాపూర్ పేరుతో చూపించడం ఏ విధంగానూ సమంజసం కాదు. పూడూరు-కిష్టాపూర్ సంయుక్త పేరుతో వార్డు ఏర్పాటు చేస్తే అభ్యంతరం లేదు. కానీ పూడూరును కిష్టాపూర్ పేరుతో మింగేయడం ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించరని వారు అన్నారు.

IN THE COURT OF THE HONORABLE IX ADDITIONAL CHIEF, JUDGE CITY CIVIL COURT
AT: Hyderabad
MV OP.NO. 210 OF 2022
BETWEEN:
N.Radha & others ...Petitioners
AND
M.Yashwanth and others ...Respondents
To,
Mallsetty Yashwanth s/o. M.Shambu Lingappa, aged about 50 years, Occ.Lorry Driver, R/o. Rajiv Colony. Tandur village and Mandal, Vikarabad District.
Take Notice that the above named petitioners filed above Motor Vehicle OP for compensation before the Hon'ble IX Additional Chief Judges Court at City civil Court at Hyderabad.
In consideration of the said MV OP the Honorable Court permitted under signed to publish the notice and you have to appear before the Hon'ble IX Additional Chief Judges Court at City civil court at Hyderabad either in person or by your counsel on 22-12-2025 at 10:30 AM failing which the matter will be decided in your absence as per law. Hence the notice
//BY ORDER OF THE COURT//
Sd/- M.Sridhar
Sandhya Rani
Advocates
Hyderabad



పూడూరు మండలం కద్మూరులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి,తదితరులు

## కద్మూరుని అభివృద్ధి చేయిస్తా

: పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త :** కద్మూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయిస్తానని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి హామీఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పూడూరు మండలం పరిధిలోని కద్మూరు, మిట్టకంకల్, కుత్బుల్లాపూర్,మేడిపల్లి కలాన్,కంకల్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రాచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగాయకద్మూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గత ప్రభుత్వం వేలకోట్లు రూపాయలు అప్పు చేసినా సిఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధిలో వెనుకాడ కుండా రైతుల రుణమాఫీ,రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు సౌకర్యం,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి పలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రావేశపెట్టారన్నారు. అదేవిధంగా కద్మూరు గ్రామంలో ఈసీ నదిపై వంతెన,తొర్రిమామిళ్ల వంకపై బ్రిడ్జి,కద్మూరునుండి రేగడి చిల్కామర్రికి రోడ్డు,పంచాయతీ భవనం,లైబ్రరీ బవనం,ద్వాక్రాభవనం,బస్సు సౌకర్యం పునరుద్ధరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో పూర్తి చేయించే బాధ్యతను తీసుకొని సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న మంచన్‌పల్లి సురేష్ విజయం సాధించిన వెంటనే ఆయన పేరుతో ఉన్న శిలాఫలకాన్ని ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో నిరుపేదలకు ప్రస్తుతం 18ఇండ్లు ఇచ్చామని,వచ్చే విడతలో 70 ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామని వివరించారు.గత ప్రభుత్వంలో సిఎం కెసిఆర్ తనకుటుంబ స్వలాభంకోసమే పనిచేశారని త్వరలో ఆయన కుటుంబ సభ్యులు జైలుకు వెళ్లడం ఖాయమని జ్యోస్యంచెప్పారు.అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాల్గులైన్ల రోడ్డు నిర్మాణానికి తానుకృషిచేసినట్లు వివరించారు.గ్రామాల్లో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు కదుమూరు ఆనందం,సర్పంచ్ అభ్యర్థి మంచన్‌పల్లి సురేష్,మాజీ సర్పంచ్ బాదాం శ్రీనివాస్,నాయకులు వెంకటెట్‌రెడ్డి,జెసుధాకర్‌రెడ్డి,సయ్యద్ గౌస్,సయ్యద్‌వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థి మోహన్‌రెడ్డి వైపే

## గ్రామస్తులు మొగ్గు

..సొంత నిధులతో 200 గజాలలో గ్రామపంచాయితీ నిర్మిస్తా

..5 సంవత్సరాలు గ్రామస్తుల ఇంటిపన్ను భరిస్తా

..ఆడపడుచుల వివాహాలను ఆర్థిక సహాయం చేస్తా

..రెడ్డిపల్లి గ్రామస్తులు ఒక్క అవకాశం ఇవ్వండి



**మొయినాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మామిడి మోహన్‌రెడ్డి పోటీలో గెలుపు దిశగా దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలలోనే ఉండే వ్యక్తిని ఏ ఇంటిలో కష్టం వచ్చినా నా శక్తికి మించి సహాయంచేసానని, ఇప్పుడు గ్రామ సర్పంచ్‌గా గ్రామస్తులు నన్ను ఆశీర్వదిస్తే ఎన్నికైన తరువాత కూడ గ్రామానికి ఒక సేవకుడిలా మంచితనం, మాన వత్వంతో ముందుకు సాగుతానిని, ప్రభుత్వ నిధులను, పథకాలను పారదర్శత లేకుండా ప్రతి ఒక్క ఇంటికి అందేలా చూస్తానని, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, అండర్‌డ్రైనేజ్, పూర్తి చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతానన్నారు, పచ్చదనంతో గ్రామాన్ని పరిరక్షిస్తానన్నారు, గ్రామంలోని ఉన్న కరెంట్ సమస్యలు, నూతన స్తంభాలు వేసి, నూతన ట్రాన్స్ ఫారమర్‌లను ఏర్పాటు చేస్తానని, విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని 5 ఏళ్ళుగా ప్రతి ఇంటికి టాక్సిలేకుండా సొంత నిధులతో భరిస్తా సొంత నిధులతో 200 గజాల స్థలాన్ని కేటాయించి, పంచాయితి భవనం నిర్మిస్తానని, ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తానని, 5 సంవత్సరాల టాక్సులు లేకుండా సొంత నిధులతో భరిస్తానని హామీ ఇచ్చారు. రెడ్డిపల్లి గ్రామంలో ఎవరిని కదిలించినా అందరినోటా మోహన్‌రెడ్డి .

# సజావుగా ఎన్నికల నిర్వహణ లిస్టు చెక్ చేసుకోవాలి

..జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**పెద్దేముల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఈ నెల 11న జరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, యంపిడిఓ కార్యాలయంలో డిస్ట్రిబూషన్ సెంటర్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావలసిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా చూసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు, బాక్స్‌లు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని సూచించారు.సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల సరఫరా ఉండేలా చూడాలన్నారు. పెద్దేముల్ మండల యంపిపిఎస్‌కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర్ణ విధుల్లో బాధ్యతరహితంగా నిర్లక్షం వహించి విధులకు గైర్హాజర్ అయినందున ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. విధులలో నిర్లక్షం వహిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్ పాల్గొన్నారు.



సామాగ్రి పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

# గంట్లవెల్లి గ్రామాభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక

గంట్లవెల్లి గ్రామస్తులకు సర్పంచ్ అభ్యర్థి అగ్రిమెంట్ బాండ్

సర్పంచ్ అభ్యర్థి చక్కని శివకుమార్ యాదవ్

**షాద్‌నగర్,డిసెంబరు10,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో ఓ సర్పంచ్ అభ్యర్థి విరుద్ధరితిలో గ్రామస్తులకు పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన అభివృద్ధి బాండును రాసి ఇస్తున్నాడు.సహజంగా అందరూ గ్రామానికి డబ్బుల రూపంలో వస్తువు రూపంలో అది చేస్తామని చేస్తామని అగ్రిమెంట్లు చేస్తుంటారు లేదా బాండ్లు రాసిస్తారు. కానీ గంట్లవెల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి గ్రామానికి సంబంధించి ప్రధాన అవసరాలను దృష్టిలో పెట్టుకుని పంచవర్ష ప్రణాళికను రూపొందించాడు. ఎంతో తెలివిగా నిర్వరితనంతో తన గెలుపు కోసం చేయాల్సిన అభివృద్ధి పనులను చేసిస్తానని నమ్మ బలుకుతూ గ్యారంటీ పత్రాన్ని గ్రామస్తులకు రాసి ఇస్తున్నాడు. వ్యక్తిగత ఆశలు చూపకుండా నిస్వార్థంగా గ్రామస్తులకు పంచవర్ష ప్రణాళిక బాండ్ రాసిస్తుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చక్కని శివకుమార్ యాదవ్ విడుదల చేసిన అగ్రిమెంట్ బాండ్ ఇదే ఆన 2025 వ.సంవత్సరము డిసెంబర్ నెల 09వ తేది (మంగళ వారం) నాడు1 గ్రామములో ప్రతి ఇంటికి మినరల్ వాటర్ ను ఉచితముగా సరఫర చెస్తాను.28. గ్రామములో ప్రతి 15 రోజుల ఒకసారి ఈగల/ దోమల మందు ఫిచ్చికారి చేయిస్తాను.3. గ్రామములో 3 నెలల కోకసారి ప్రజల ఆరోగ్యం కోసం



ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పటు చేస్తాను.4. గ్రామములో బిసి ల కోసం మాడల్ హౌజింగ్ కాలనీ నిర్మాణం చేస్తాను.50 గ్రామములో ఉన్నా యుపిఎస్ పాఠశాలను డిజిటల్ స్కూల్ మారుస్తాను.6. గ్రామములో ఉన్నా ముస్లింలకోసం కమ్యూనిటీ హాల్ మరియు ఈద్గాను నిర్మాణం చేస్తాను .7.బిసిల స్మశానవాటికకు రోడ్డు నిర్మాణం చేస్తాను.8. గ్రామములో ఉన్న రైతుల కోసం పశుల ఆసుపత్రి సెంటర్ ను ఏర్పాటు చేస్తాను.9) గ్రామములో ఉన్నా ఎస్సీ కొత్త కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను నిర్మాణం చేస్తాను.10. గ్రామములో ఉన్న యువతకు ఆటల కోసం గ్రౌండ్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తాను.11. గ్రామములో అందరి కోసం కళ్యాణ మండపము నిర్మణం చేస్తాను హామి ఇస్తు బాండ్ రాసి గ్రామస్తులకు ఇచ్చారు.

# పల్లెల్లో ఎన్నికలను ప్రశాంతంగా ముగించండి

శంషాబాద్ అడిషనల్ డిసిపి పూర్ణచందర్

షాద్ నగర్‌లో ఎన్నికల నిర్వహణపై పోలీసులతో సమావేశం

**షాద్‌నగర్, డిసెంబరు 10,ప్రభాతవార్త:** సమస్యాత్మక గ్రామాలపై దిశానిర్దేశం





పోలీసు బందోబస్తుపై షాద్‌నగర్ పట్టణంలో సమావేశం ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండండి, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి,పల్లె ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించండి, ఓటర్ స్వేచ్ఛగా ఓటు వేసుకునేలా చర్యలు తీసుకోండి, అంటూ శంషాబాద్ అడిషనల్ డిసిపి పూర్ణచందర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో గురువారం జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోలీసు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం ఎన్నికల ప్రారంభం నుంచి సాయంత్రం ఫలితాలు వెల్లడి దాకా పోలీసులు ప్రతి చోట అప్రమత్తంగా వ్యవహరించాలని వెల్లడించారు. సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షించాలి అన్నారు. ఉద్రిక్తతలకు, ఆందోళనలకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ జరగాలని సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు గాని, వారి అనుచరులు గాని ప్రలోభాలకు పాల్పడి నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫరూక్ నగర్ మండల పరిధిలో ఇద్దరు సిపిలు, పదిమంది సిఐలు, 30 మంది ఎస్సైలు, 500 మందికి పైగా పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఎసిపి రంగస్వామి, పట్టణ సిఐ విజయ్‌కుమార్, డిఐ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికల బందోబస్తు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక బందోబస్తును ఈ సందర్భంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమాలని ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసు కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయా లని ఇలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారు సూచించారు.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విజేతలకు బహుమతులు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 10, ప్రభాత వార్త:** పోచారం సర్కిల్ దివ్యానగర్ నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయస్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 సదస్సు విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతితో పాటు మెమెంటోలు, ప్రశంసపత్రాలు ముఖ్య అతిథుగాలుగా హాజరైన కళాశాల సెక్రటరీ నల్ల మల్లారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మల్లారెడ్డి మాట్లాడుతూ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్‌సైన్సెస్, సముద్రఅధ్యయన శాఖ, మెరైన్ డిపార్టుమెంటు సాధించిన సాంకేతిక సమస్యలకు నాలుగు విభాగాలతో తమ పరిశోధనల ద్వారా పరిష్కరం కనుగోనే దిశలో పోటీలు జరిగాయి. 20 కళాశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు టీంకు ఆరుగురు చొప్పున 20 టీంలుగా ఏర్పడి పోటీల్లో పాల్గొన్నారు. అత్యుత్తమ పరిశోధన పరిష్కరానికి సంబంధించిన 4 కళాశాలల విద్యార్థుల టీంలకు బహుమతులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క టీంకు లక్షా యాభై వేల రూపాయల నగదును అందజేసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వాటిలో మగిపాల్ యూనివర్శిటీ,





దివ్యానగర్‌లోని నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో పాల్గొన్న కళాశాల సెక్రటరీ మల్లారెడ్డి తదితరులు

జైపూర్, కాశీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అజయ్‌కుమార్ నార్గ్ ఇంజినీరింగ్ కళాశాలు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు కళాశాల సెక్రటరీతో పాటు డైరక్టర్ దివ్యనల్ల, స్నేహనల్ల, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు భీమాలింగేశ్వర్‌రెడ్డి, సామ్రాట్ షిండే, ప్రిన్సిపాల్ రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





అభ్యర్థులకు అవగాహన కలిపిస్తున్న అధికారి మనోజ్ కుమార్

## ఖర్చుల వివరాలు నమోదు తప్పనిసరి

-ఎన్నికల అసిస్టెంట్ అధికారి మనోజ్ కుమార్

**మాడ్గుల,డిసెంబరు10,ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలని ఎన్నికల అసిస్టెంట్ అధికారి మనోజ్ కుమార్ స్పష్టం చేశారు .ఈ మేరకు బుధవారం స్థానిక రైతు వేదికలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహనసదస్సు నిర్వహించారు.మండలంలోని 33 గ్రామాల్లో సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను ఈ సమావేశానికి హాజరైయారు.ఎన్నికల నియమాలు,ఖర్చుల వివరాల నమోదుపై పూర్తిస్థాయి వివరణ ఇచ్చారు.ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను పక్కాగా పాటించాలని,ఖర్చుల వివరాలను సక్రమంగా ఈనెల 15 వ తేదీ వరకు నమోదు చేయాలని అధికారి మనోజ్ సూచించారు.గ్రామంలో ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా,ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యే వరకు సమయాన్ని పాటించాలని అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన సదస్సులో ఎంపీడీవో,అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ విజయలక్ష్మి ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నార

## పోచారం సర్కిల్‌ను రెండు వార్డులుగా విభజించాలి

డిప్యూటీ కమిషనర్‌కు వినతి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 10, ప్రభాత వార్త:** పోచారం సర్కిల్



పోచారం సర్కిల్‌ను రెండు వార్డులుగా విభజించాలని కోరుతూ జిహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్

పరిధిలోని గ్రామాలను రెండు వార్డులుగా విభజించాలని కోరుతూ జిహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్‌కు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ బుధవారం వినతి పత్రం అందజేశారు. పోచారం సర్కిల్‌ను ఒకే వార్డుగా కేటాయించడం పట్ల స్థానిక నాయకులు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. పోచారం పాత మున్సిపల్‌ను రెండు వార్డులుగా విభజించాలని కోరుతూ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, స్థానిక నాయకులు నర్రీ కాశయ్య, బద్దం జగన్మోహన్‌రెడ్డి, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిరెడ్డిని కలిసిన టేకుల్‌కోడ్ ఏకగ్రీవ సర్పంచ్ రాజు



తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న ఏకగ్రీవ సర్పంచ్ రాజు

**కొడంగల్,డిసెంబరు10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకింది రాజు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్,సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుమల తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం కొడంగల్ పట్టణంలోని సిఎం నివాసంలో తిరుపతిరెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆయన ఆశీస్సులు పొంది గ్రామాభివృద్ధిపై చర్చించారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజును తిరుపతిరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీంరెడ్డి, న్యాయవాది వెంకటయ్య తదితరులున్నారు.



## స్థానిక ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు

ఇన్‌స్పెక్టర్ నర్సయ్య

**కొత్తూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త;** నేడు జరిగే స్థానిక ఎన్నికల కు అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్టంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు ఇన్స్పెక్టర్ నరసయ్య. కొత్తూరు మండలంలోని జరిగే స్థానిక ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుకు బుధవారం కొత్తూరు సిఐ నరసయ్య ఆధ్వర్యంలో కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డిసిపి యం రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోలింగ్ కేంద్రాలవద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలోని మొత్తం 12 పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలవద్ద ఒక ఎసిపి ముగ్గురు ఇన్స్పెక్టర్లు, 5గురు ఎస్ఐలు, సిబ్బంది మొత్తం 180 మందితో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు సిఐ నర్సయ్య తెలిపారు. ఓటర్లు ధైర్యంగా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నాయకులందరూ పోలీసులకు సహకరించాలని ఆయన ఆదేశించారు. సమస్యాత్మకమైన పోలింగ్ బూతులు మల్లాపూర్, ఇన్ మూల్ నర్వ, ఎస్ బి పల్లి, కొడిచెర్ల తండా, తీగాపూర్ గ్రామాలలో ప్రత్యేక ఏర్పాటు చేశామని ఇన్స్పెక్టర్ నరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి గంగారాం, సిఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల బందోబస్తులో 245 మంది పోలీసు సిబ్బంది

.. ఎస్. ఐ.

గురువారం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నామని స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రనాథ్ నాయక్ తెలిపారు. ఈ ఎన్నికలను పురస్కరించుకొని 250 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారని ఆయన వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## పంచాయతీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

పంచాయతీ ఎన్నికలకు 9 రూట్‌లు, 155 వార్డులు

**కొడంగల్ రూరల్, డిసెంబరు 10 (ప్రభాతవార్త):** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ గురువారం జరగనుంది. పోలింగ్ నిర్వాహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సామాగ్రి పంపిణీ కేంద్రం నుంచి సిబ్బంది కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాలకు తరలి వెళ్లారు. ఎన్నికల విధుల్లో పీవోలు 212, ఏపీవోలు 260 మంది పాల్గొంటున్నారు. కొడంగల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో టేకుల్‌కోడ్ ఏకగ్రీవం కాగా 24 గ్రామాలకు ఎన్నికలు జరగనున్నాయి. మండలాన్ని 9 రూట్‌లుగా విభజించి సామాగ్రిని తరలించారు. సిబ్బందిని 19 బస్సుల ద్వారా గ్రామాలకు తరలించారు. పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు



## పంచాయతీ పోరు తొలివిడత నేడే

**రంగారెడ్డి(శంషాబాద్),డిసెంబరు10,ప్రభాతవార్త:** శంషాబాద్ మండలంలోని 21 పంచాయతీలలో నేడే తొలి విడత పంచాయతీ పోరు జరగనుంది.మొత్తం





పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అధికారులు

గ్రామపంచాయతీలు 21 మొత్తం ఓటర్లు 33,313,ఆర్వోలు 21 ,పోలింగ్ సిబ్బంది419 మండలంలోని పంచాయతీలకు 67 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.190 వార్డులకు 485 మంది పోటీలో ఉన్నారు.మండలంలోని వివిధ గ్రామలలో 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.శంషాబాద్ మండలంలోని 21 పంచాయతీలలో నేడే తొలి విడత పంచాయతీ పోరు జరగనుంది. అందుకు గాని 21 పంచాయితీలను 8 ద్విముఖ, 6 త్రి ముఖ,3 చతుర్ముఖ, 4 చోట్ల బహు ముఖ పోటీ జరిగింది. ఎన్నికల బడిలో ఆసక్తికరమైన పోటీతో దాదాపు పది రోజుల పాటు ఆహర్నిశలు శ్రమించి అభ్యర్థులు ఆయా పంచాయతీలో ఘోర హోరిగా ప్రచారం చేశారు. మీరు జరగనున్న పోరులో తమ అదృష్టాలను తేల్చుకోనున్నారు. ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు పడుతున్నారు. సాయంత్రంలోగా ఆయా పంచాయతీల అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నము ఒంటిగంట వరకు నిర్వహిస్తారు.అనంతరము ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉప సర్పంచ్‌ల ఎంపిక అధికారులు పూర్తిచేశాల ఏర్పాటు చేశారు.

## పంచాయతీ ఎన్నికలకు అంతా సిద్ధం

... ఎంపీడీవో లక్ష్మీ అనురాధ

**కొందుర్గు డిసెంబరు 10. ప్రభాతవార్త.** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అంతా సిద్ధం చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని లక్ష్మీ మ్మ అనురాధ తెలిపారు.

మండలంలో 22 గ్రామ పంచాయతీలకు గాను, ఇప్పటికే మూడు గ్రామపంచాయతీలు చెరుకుపల్లి,పాత ఆగిరాల,లక్ష్మీ మ్మ దేవునిపల్లి లు ఏకగ్రీవమైనట్లు ఆమె తెలిపారు. మిగతా 19 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరుగుతున్నందున అందుకుగాను 156 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ ఎన్నికల్లో ముగ్గురు జోనల్ అధికారులుగా, 22 మంది రూట్ అధికారులుగా,202 మంది పోలింగ్ అధికారులుగా,202 మంది సహాయ పోలింగ్ అధికారులుగా,విధుల్లో పాల్గొంటున్నారని ఆమె వివరించారు. ఎన్నికల సిబ్బందిని, సామాగ్రిని తీసుకెళ్లేందుకు 11 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తమ సిబ్బంది అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తారని ఆమె తెలిపారు. గురువారం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 11680 మంది పురుషులు,11979 స్త్రీలు తమ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆమె వివరించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఓటర్లు,మండల ప్రజలు ఎన్నికలు సాఫీగా జరిగేందుకు సహకరించాలని ఆమె కోరారు.

## కొత్తూరులో స్థానిక ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

ఎంపిడిఓ అరుంధతి

**కొత్తూరు, డిసెంబరు10, ప్రభాతవార్త;** 2025 రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కొత్తూరు ఎంపీడీవో అరుంధతి తెలిపారు. మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమగ్ర చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 110 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు పీవోలు - 110, ఓపిఓలు - 133 వంటి పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పోలింగ్ స్టేషన్ల వద్ద తగిన సౌకర్యాలు కల్పించామని ఎంపీడీవో వివరించారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగేందుకు పోలీసు విభాగం, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఓటర్లు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



